


# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

మంగళవారం /13 మే / 2025 /పేజీలు 04


### ప్రజావాణి దరఖాస్తుల

## పరిష్కారంపై సత్వర చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్



దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సదావత్ మోతిలాల్‌తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూర్ మండలం గోపాల్రావుపేట గ్రామానికి చెందిన కాసి పాక లక్ష్మి తన పేరు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఉందని, తాను ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతించాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం రాజీవ్నగర్కు చెందిన బొడ్డు భీమన్న తాను ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు చేపట్టానని, బిల్లులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ( మిగితా...2లో )

## మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం

**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**

**ఆసిఫాబాద్ ప్రతినిది,సూర్య మేజర్ న్యూస్ :**
మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పిస్తామని, జిల్లాలోని రెబ్బెన మండలంలో కొమురవెల్లి నుండి కిష్టాపూర్ వరకు చేపట్టిన రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ– శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం జిల్లాలోని రెబ్బెన మండలంలో 2 కోట్ల రూపాయల వ్యయంతో కొమురవెల్లి నుండి కిష్టాపూర్ వరకు బి. టి. రోడ్డు నిర్మాణం కొరకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు



దండే విఠల్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ 10 కోట్ల రూపాయల సి ఆర్ ఆర్ నిధులను జిల్లాలో రహదారుల నిర్మాణానికి కేటాయించడం జరిగిందని, కొమురవెల్లి నుండి కిష్టాపూర్ వరకు 2 కోట్ల రూపాయల వ్యయంతో బి టి రహదారి నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎంతోకాలంగా ఈ ప్రాంతంలో సరైన రోడ్డు సౌకర్యం లేక వాహనదారులు, ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రహదారి నిర్మాణ పనులను వెంటనే చేపట్టి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. (మిగితా. 2లో)

### ప్రజల సమస్యలు త్వరితంగా

## పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్- టెలిఫోన్, వాట్సాప్ ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరణ**

**నిర్మల్,మే12,సూర్య మేజర్ న్యూస్ :**
ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి



వచ్చిన అర్జీలను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, భూ సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు తదితర అంశాలపై ప్రజలు తమ వినతులను కలెక్టర్‌కు అందించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో పరిష్కరించాలంటూ శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను శాఖల వారీగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పరిష్కార వివరాలను రిమార్కుల విభాగంలో నమోదు చేయాలని సూచించారు. సమస్య పరిష్కారానికి సంబంధించిన సమాచారం దరఖాస్తుదారులకు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. ( మిగితా...2లో )

## దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ మే 12, సూర్య మేజర్ న్యూస్ :**
ప్రజావాణి లో వచ్చిన ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం



కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో 107 దరఖాస్తులు స్వీకరించమని తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు భు సమస్యలు, పెన్షన్, ఇందిరమ్మ ఇళ్లు, విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుత్ తదితర శాఖలకు సంబంధించి అర్జీలను స్వీకరించి ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ఆర్డిఓ వినోద్ కుమార్,వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై

## అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,మే 12, సూర్య మేజర్ న్యూస్ :**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు



కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైనూర్ మండలం ఊహేగాం, పోచంలొద్ది గ్రామాలకు చెందిన రైతులు తమ పంపుసెట్లు, వ్యవసాయ బావులకు త్రీ ఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ( మిగితా...2లో )

## భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. కుంటాల మండలంలోని అంబుగాం గ్రామంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారి భూసమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి చట్టం ద్వారా భూ రికార్డుల్లో తప్పులన్నీ సరిచేసి, భూమిపై యజమానులకు పూర్తి



హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కుంటాల మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పేరు, విస్తీర్ణం లోపాలు, వారసత్వ హక్కులు, సర్వే నంబర్ల లోపాలు, హద్దుల వివాదాలు, భూసేకరణ సమస్యలపై ప్రజల దరఖాస్తులు స్వీకరించామని అన్నారు. ( మిగితా..2లో )

సూర్య www.suryaa.com
మంగళవారం 13 మే 2025

### మారుమూల గ్రామాలకు

# రహదారి సౌకర్యం

### - రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాలలో 44 కోట్ల రూపాయల వ్యయంతో ప్రతి గ్రామంలో సిసి రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఇందులో భాగంగా మారుమూల ప్రాంతాలకు రహదారి సౌకర్యాలు కల్పిస్తూ మండల కేంద్రానికి అనుసంధానం చేసి రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా గూడు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని గిరిజనులకు ప్రత్యేక ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు.



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బి టి రహదారి నిర్మాణ పనులను వర్షాలు ప్రారంభం కాకముందే జూన్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారును ఆదేశించారు. నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులపై సంబంధిత అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు.



ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా అన్ని గ్రామాలకు బిటి రహదారి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవడం సంతోషంగా ఉందని, పనులు నాణ్యతగా చేయాలని తెలిపారు. పనులలో జాప్యం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తిచేసే విధంగా చూడాలని, ఈ ప్రాంత ప్రజలకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల సమస్యలు త్వరితంగా పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్- టెలిఫోన్, వాట్సాప్ ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరణ

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా నిర్వహించిన టెలిఫోన్ ప్రజావాణిలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫోన్లను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. దూర ప్రాంతాల ప్రజలు 91005 77132 నంబరును సంప్రదించి వాట్సాప్ ద్వారా సమస్యలు పంపవచ్చునని



కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని, అభ్యంతరాలను స్వీకరించాలని తెలిపారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను మండల స్థాయిలో త్వరితంగా పరిశీలించి బ్యాంకులకు పంపించాలని సూచించారు. జిల్లాలో అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ఉపాధి హామీ పనుల్లో త్రాగునీరు, టెంట్, ఓఆర్ఎస్ పొట్లాల అందుబాటును ఉంచాలన్నారు. ఇటీవల రుణాల మంజూరులో రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్థానంలో నిలిచిన గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులకు, సిబ్బందికి కలెక్టర్, అదనపు కలెక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై అధికారుల

# సమన్వయంతో ప్రత్యేక చర్యలు

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామానికి చెందిన బొమ్మకంటి మంజుల తన దివ్యాంగ ధ్రువపత్రం పునరుద్ధరించి తనకు వచ్చే దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వాంకిడి మండలం ఖ గ్రామానికి చెందిన జాడి జయబాయి తనకు రావలసిన వారసత్వ భూమి తనకు రాకుండా ఇతరులకు విక్రయించడం జరిగిందని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం అప్పపెల్లి గ్రామానికి చెందిన చునార్ కర్ లక్ష్మి తన భూమి కొలతలు జరిపి హద్దులు నిర్ధారించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెజ్జూర్ మండలం రెబ్బెన గ్రామానికి చెందిన పొట్టి ధర్మయ్య తాను బెజ్జూర్ సహకార బ్యాంకు నుండి ట్రాక్టర్ రుణం 5 లక్షల రూపాయలు పొందేనని, ఎలాంటి బాకీ లేకుండా పూర్తిగా చెల్లించానని, కానీ తాను బకాయి ఉన్నట్లు నోటీసు జారీ చేశారని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కౌటాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన గంధం మంజుల బాయి తనకు షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ నుండి బోరు బావి, విద్యుత్ సౌకర్యం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం రాళ్లపేట గ్రామానికి చెందిన రెడ్డి ఉమారాణి నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం పర్సనంబాల గ్రామానికి చెందిన ఆదే యాదవ్ తనకు 65 సంవత్సరాల వయసు ఉందని, వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, మే 12, సూర్య మేజర్ న్యూస్ :** పోలీస్ ముఖ్య కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదుదారులు కలిసి సమస్యలను తెలియజేశారు. దాదాపు 30 మంది ఫిర్యాదుదారులు ఫిర్యాదులను సమర్పించగా అందులో కుటుంబ కలహాలు, కుటుంబ సమస్యలు, భార్యాభర్తల సమస్యలు, పలు కేసుల సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలను ఇచ్చి ఫిర్యాదుదారుల సమస్యలను



త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సమాజంలో 24 గంటలు ప్రజల రక్షణ భద్రతకై పనిచేసే ఏకైక వ్యవస్థ జిల్లా పోలీసు వ్యవస్థ అన్నారు. అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ను సంప్రదించాలని సూచించారు. జిల్లా ప్రజలు అసాంఘిక కార్యకలాపాలను జరుగుతున్న సమాచారం ఏదైనా మెసేజ్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో భాగంగా 8712659973 అనే నెంబర్‌కి సమాచారాన్ని అందించవచ్చని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. వచ్చిన ఫిర్యాదుదారులలో పోలీసు వ్యవస్థ పరిధి దాటి ఉన్న ఆస్తి తగాదాలు, భూమి తగాదాలు పంచాయితీలు ఉన్నవాటికి చట్ట ప్రకారం ఉన్న నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ స్థాయిలో పరిష్కరించబడే ఏ ఫిర్యాదు నైనా వెంటనే స్వీకరించి పరిష్కరించి ప్రజలకు సరైన సమయంలో న్యాయాన్ని అందించి లబ్ధి చేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సత్వర చర్యలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

దండేపల్లి మండలం పాతమామిడిపల్లి గ్రామానికి చెందిన ఆరేపల్లి సత్తయ్య తన తండ్రి పేరిట గ్రామ శివారులో భూమి ఉ ందని, ఆయన



మరణానంతరం కొందరు ఆక్రమంగా ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఇట్టి భూమిని తన తల్లి పేరిట, పట్టా మార్పిడి చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం గుడిపేట, ముల్కల్ల, వేంపల్లి గ్రామాల ఉపాధి. హామీ క్షేత్ర సహాయకులు తాము గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నామని, ఈ గ్రామాలు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం అయినందున తమకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూర్ మండలం.. గంగారం గ్రామానికి చెందిన చల్ల రాజు తాను రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూమి నుండి కొంత భాగం గొల్లవాగు, కాలువలో పోయిందని, బట్టి భూమికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం పెద్దనపల్లి వార్డుకు చెందిన కుసనపల్లి అన్నపూర్ణ తాను ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దరఖాస్తు చేసుకున్నానని, కూలీ పని చేసే తన భర్తకు ప్రభుత్వ ఉద్యోగం' ద్యోగం ఉనట్లుగా చూపించడం జరిగిందని, ఈ విషయమై తనకు న్యాయం చేస్తూ ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాలెం భాగ్యలక్ష్మి తమ మండలంలోని లింగాపూర్ గ్రామ శివారులో గతంలో ఉన్న పిల్ల కాలువను కొందరు రైతులు పూడ్చి వేసి భూమి సాగు చేస్తున్నారని, ఉపాధి హామీ పథకం ద్వారా ఈ కాలువను పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూరు మండలం వెంకాయిపల్లి గ్రామానికి చెందిన దాగం లక్ష్మి తన మామ పేరిట గ్రామ శివారులో ఉన్న భూమిలో తాము 70 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నామని, వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి నూతన పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం జ్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని గద్దెంగడి ప్రాంతవాసులు తమ కాలనీలో రోడ్డు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డు నిర్మించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం పులిమడుగు గ్రామానికి చెందిన ఇందూరి పవనా సాయి తనకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద రుణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమస్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా

# భూ సమస్యలకు పరిష్కారం

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి..**

దరఖాస్తులకు రశీదులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. హెల్ప్ డెస్క్, త్రాగునీరు వంటి సదుపాయాలను స్వయంగా పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. గ్రామస్తులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి లేనందున ఇబ్బందులు ఎదురవుతోందని గ్రామస్తులు చెప్పగా, రేపటిలోగా కార్యదర్శిని నియమిస్తామని తెలిపారు. రెవెన్యూ సదస్సుకు ఎక్కువ మంది ప్రజలు హాజర కావడం పట్ల కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. గ్రామస్తులను అభినందించారు. ఈ సదస్సులో భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్ కమల్ సింగ్, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు హార్వెస్టర్ బోల్తా

## - డ్రైవర్ కు స్వల్ప గాయాలు

**సోన్, మే 12 సూర్య మేజర్ న్యూస్:**
మండలంలోని మాదాపూర్ ఎక్స్ రోడ్ ఐబి వద్ద సోమవారం జాతీయ



రహదారిపై ప్రమాదవశాత్తు హార్వెస్టర్ బోల్తా పడింది. హార్వెస్టర్ నడుపుతున్న డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. మాదాపూర్ వైపు నుండి ఆర్మూర్ వైపు వెళుతుండగా సోన్ ఐబి వద్ద రోడ్డు దాటుతుండగా జాతీయ రహదారిపై అదుపుతప్పి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు ఎన్ హెచ్ ఎ ఐ అధికారులకు సమాచారం అందివ్వగా జాతీయ రహదారిపై ఇతర వాహనాలకు ఆటంకం కలగకుండా క్రేన్ సహాయంతో తొలగించారు. ఎవరికి ప్రమాదం జరగలేదని, డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయ్యాయని స్థానికులు తెలిపారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు

**కడెం,మే 12, సూర్య మేజర్ న్యూస్ :**
మే 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు నిర్మల్ జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ పిలుపునిచ్చారు.




సోమవారం కడెం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో వారు మాట్లాడారు కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేసే లేబర్ కోడ్లను ప్రతిఘటిద్దామన్నారు. కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్ల క్రమబద్ధీకరణ కోసం ఉద్యమిద్దమన్నారు. ప్రతి కార్మికునికి కనీస వేదం నెలకు 26 వేల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని ఆపివేయాలని డిమాండ్ చేశారు. భారత కార్మిక సంఘాల సమైక్య ఆధ్వర్యంలో మే 20న జిల్లా కేంద్రంలో నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బుఖ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని కలెక్టర్లు

## - ఈర్ల సునీల్ కుమార్.

**కాగజ్నగర్, మే 12, సూర్య మేజర్ న్యూస్,:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం లోని బోరిగాం శివార్లో గతంలో టి. (బి)ఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గతంలో లక్కీ డీప్ ద్వారా ఎంపిక చేసి ఎంపికైన అర్హులకు కేటాయిస్తామని నిర్ణయించారు? కానీ ఏ కారణాల చేతనో ఎంపికైన లబ్ధిదారులకు వారి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వారికి కేటాయించకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వం, సంబంధిత అధికారులు. ? ఈ విషయమై కొన్ని రోజుల క్రితం ఈర్ల సునీల్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే,,కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్లా కు . విన్నవించగా వారు సానుకూలంగా స్పందించి లక్కీ డీప్ ద్వారా ఎన్నికైన అర్హులైన లబ్ధిదారులకు,నెల రోజుల లోపు ఇండ్లను కేటాయిస్తామని గత మూడు నెలల క్రితం తెలిపారు! కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అందుకే ఈరోజు సోమవారం మళ్లీ ఒకసారి ఈ విషయమై తొందరగా నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన ఈర్ల సునీల్ కుమార్.



## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం

# కోసం పాటుపడాలి

## - ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**జన్నారం, మే 12,సూర్య మేజర్ న్యూస్ :**
ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటుపడాలని అప్పుడే ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంటుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఏఐసీసీ జాతీయ ట్రైనింగ్ కన్వీనర్ రాహుల్ బగ్, రాష్ట్ర ట్రైకాన్ చైర్మన్ బెల్లయ్య నాయక్, జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతిలు







అన్నారు. సోమవారం జన్నారం మండల కేంద్రంలో గల హరిత రిసార్ట్ లో మూడు రోజులపాటు జరిగే శిక్షణకు వచ్చిన ప్రజాప్రతినిధులు ఆదివాసీ నాయకులతో కలిసి యోగా చేశారు. అనంతరం అక్కడి నుండి రహదారి మీదుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు పాదయాత్ర చేశారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానకు చేరుకుని శ్రమదానం చేశారు. పైన పేర్కొన్న నాయకులు చీపురు చేత పట్టి ఊడ్చారు. చెత్తా చెదారాన్ని ఎత్తి ట్రాక్టర్లో పోశారు. ఈ సందర్భంగా బొజ్జు పటేల్, కోట్నాక తిరుపతి తదితరులు మాట్లాడుతూ రోగాల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న భారతదేశం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. బిజెపి చేస్తున్న కుట్రలను ఐకమత్యంగా ఉంటూ తిప్పి కొట్టాలన్నారు. అనంతరం జరిగిన శిక్షణ శిబిరంలో వారు మాట్లాడుతూ ఆదివాసీలంతా ఐక్యంగా ఉంటే సమస్యలన్నీ పరిష్కరించుకోవచ్చు అన్నారు. జిల్లా శిక్షణ ఇన్చార్జీలు మల్లేశ్వరి, దుర్గం భాస్కర్, రాణా ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటు ఇన్చార్జి ఆత్రం సుగుణ, మండల కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్లు దుర్గం లక్ష్మీనారాయణ, సయ్యద్ ఫసియుల్ల, సింగిల్ విండో చైర్మన్ అల్లం రవి, జిల్లా మండల నాయకులు సుభాష్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, గుర్రం మోహన్ రెడ్డి, అజ్మీర నందు నాయక్, సోహెల్ షా ఖాన్, ఎస్పీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన ఆర్ఆర్ మెమోరియల్ ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నమెంట్

**రామకృష్ణాపూర్, మే 12, సూర్య మేజర్ న్యూస్.**
రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియం లో ఈనెల 10,11 వ తేదీన నిర్వహించిన ఆర్ఆర్ మెమోరియల్ ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్లో నేరడిగొండ వర్సెస్ ధర్మారావుపేట జట్లు తలపడగా నేరడిగొండ జట్టు ఘన విజయం సాధించగా 20,000/- వేల రూపాయల నగదు బహుమతితో పాటు ట్రోపి అందుకున్నారు, రెండవ విజేత ధర్మారావుపేట జట్టు 10,000/- వేల రూపాయల నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందుకున్నారు, మూడవ స్థానం నిలిచిన అదిలాబాద్ జట్టుకు 5,000/- వేల



రూపాయలు నగదు బహుమతి, నాలుగో స్థానంలో నిలిచిన మంచిర్యాల్ జట్టుకు 3,000/- వేల రూపాయల నగదు బహుమతితోపాటు ట్రోఫి అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వసుందర హాస్పిటల్స్ డైరెక్టర్ ప్రశాంత్, ఆర్ఐ శేఖర్ బాబు,రిటైర్డ్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎన్ వీరారెడ్డి, కోల్ ఇండియా సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు రామ్మూర్తి , కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పల్లె రాజన్న, సీనియర్ నాయకులు గాండ్ల సామన్న, వడ్నాల శ్రీనివాస్ సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మున్సిపాలిటీ మాజీ వైస్




చైర్మన్ సాగర్ రెడ్డి, సిపిఐ పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి శీను పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వాహకులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బెల్లం శ్రీనివాస్. దుబ్బ శ్రీనివాస్. గుంటి కుమార్. బోయిని శ్రీనివాస్ , మల్లెత్తుల రాజేశం కంబాల కుమార్ , రామ్మోహన్. కట్ల కుమార్, బుగ్గల రవి, రంజిత్, సంతోష్, నాగులు శ్రీనివాస్, నాగరాజు నరేందర్ చందు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి సంతోష్, నందం, రమేష్, విజయ్, సర్వర్, జితేందర్, సింగ్ ఠాకూర్ పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే

**నేరడిగొండ మే 12 సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని చిన్న బుగ్గారం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో బహుమతులను అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలతోని మనోవిల్లాసం కలుగుతుందని గెలుపోటములు సహజమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, విడిసి అధ్యక్షుడు రవీందర్ రెడ్డి , రాథోడ్ సురేందర్, సందీప్ మాజీ సర్పంచ్ ప్రతాప్, పాండు, క్రీడాకారులు ప్రజలు తదితరులు ఉన్నారు.

## కుర్మ సురేందర్ కుటుంబాన్ని పరామర్శించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**రామకృష్ణాపూర్, మే 12, సూర్య మేజర్ న్యూస్:** క్యాతనపల్లి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుర్మ సురేందర్ తండ్రి కుర్మ రామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సోమవారం గద్దరాగాడిలోని వారి నివాసానికి వెళ్లి కురుమ సురేందర్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరుస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు వారి కుటుంబానికి అండగా ఉంటామని అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధమని ఉన్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, పలిగిరి కనకరాజు,కనకం కురుమ సురేందర్ కుటుంబాన్ని పరామర్శించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వెంకటేశ్వర్లు, ఆకుల వెంకటస్వామి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బుద్ధుడి బోధనలు ప్రతిధ్వనించిన బౌద్ధ విహారాలు.


**వాంకిడి మే 12సూర్య మేజర్ న్యూస్:** మండల కేంద్రం లోని జేత్వాన్ బుద్ధ విహార్ తో పాటు ఖమాన, కనర్గం, ఇందాని, సరాండి, ఖిరిడి తదితర గ్రామాల బౌద్ధ విహారాల్లో బుద్ధ పౌర్ణిమ వేడుకలు ఆహ్లాదకరంగా జరిపారు. విహారాల వద్ద పంచశీల్ జెండాలను ఎగురవేసి, పాళీ భాషలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ధమ్మ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా పలువురు బౌద్ధ ధర్మ గురువులు, సంఘాల నాయకులు ప్రసంగించారు. వారు మాట్లాడుతూ, ప్రపంచ శాంతికి తతాగత్ గౌతమ బుద్ధుడు చూపిన అహింస, శాంతి మార్గమే శరణ్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బుద్ధుడు బోధించిన దారిలో నడుచుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.సాయంత్రం వీధుల్లో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకల్లో బౌద్ధ సంఘాల నాయకులు అశోక్ మహెూల్కర్, జైరాం ఉప్రె, సునిల్ దుర్గే, హంసరాజ్, రాజేంద్ర ప్రసాద్, సందీప్ దుర్గే, ప్రతాప్, రోషన్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమాల్పూర్ సుధాకర్, ధర్మాబాయి, గంగుబాయి , రోజా, పుష్పలత ,గీత భాయ్, సునీత ,ఆర్థిక ,కమల భాయ్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



## బౌద్ధ సంఘం ఆధ్వర్యంలో శ్రామినర్లకు, రక్తదాతలకు ప్రశంస పత్రాలు అందజేత

**వాంకిడి మే 12,సూర్య మేజర్ న్యూస్**

బుద్ధ జయంతి మరియు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని వాంకిడి జేత్వాన్ బుద్ధ విహార్లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్తదాతలకు సోమవారం బౌద్ధ సంఘం నాయకులు ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్



జిల్లా బాధ్యులు దుర్గం సందీప్, అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ పాల్గొని మాట్లాడుతూ, శిబిరంలో 22 మంది సిద్ధార్థ యువజన మండలి సభ్యులు రక్తదానం చేశారని, అలాగే బౌద్ధ దీక్ష శ్రామినర్ శిబిర్లో శ్రామినర్లుగా దీక్ష తీసుకున్న 32 మందికీ ప్రశంస పత్రాలు అందజేశారు.భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్, అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ, సమాజ సేవలో యువత స్ఫూర్తిగా ముందుండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ, రమాబాయి మహిళా మండలి, సిద్ధార్థ యువజన సంఘం, అంబేద్కర్-పులే-సాహు బుద్ధభూమి ట్రస్ట్ చైర్పర్సన్, రిటైర్డ్ సిడిపిఓ సరోజ, ప్రతినిధులు దుర్గం రుక్మిణి, దుర్గం పుష్పలత, మాజీ ఎంపీపీ ఆర్థిక నాయకురాలు విక్తబాయి, వసుధాబాయి, కమలాబాయి, గంగుబాయి తదితరులు పాల్గొన్నారు.

## సేవా భావం... పారదర్శకం... ఆదర్శం

### - ప్రజలకు రోజుకో వెరైటీ పంపిణీ చేసిన తహసిల్దార్ సతీష్

**మందమర్రి, మే 12, సూర్య మేజర్ న్యూస్.**

సేవను పరమార్ధంగా భావించి, మరోవైపు పారదర్శకతతో విధులు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తూ, ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు ఉదార సహృదయుడు మండల తహశీల్దార్ పనకంటి సతీష్ కుమార్. గత పదిహేను రోజుల క్రితం నుండి ప్రతి రోజు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి వెళ్ళే ప్రజలకు అంబలి పంపిణీతో మొదలైన ప్రస్థానం మజ్జిగ, నిమ్మకాయ



షర్బత్, గోలి సోడా, దద్దోజనం ఇలా వినూత్నంగా ఆలోచించి తన సొంత ఖర్చులతో రోజుకో స్పెషల్ తో మంచి నాణ్యతతో కూడిన వెరైటిలను పంపిణీ చేసి ప్రజలను అబ్బురపరిచాడు. భూ బాధితుల మొర ఆలకించి వారి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి శాశ్వత పరిష్కారం కనుగొంటూ బాధితులకు కొండంత అండగా ఉంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తూ మరోవైపు సామాజిక సేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అందరి మన్ననలు పొందుతున్నారు. గత పదిహేను రోజులపాటు నిర్విరామంగా చేపట్టిన పంపిణీ సోమవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో మండల తహసిల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి పనుల నిమిత్తం ప్రతి రోజు అనేక మంది తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే వారికి వేసవి దృష్ట్యా వారికి తన వంతుగా తనకు తోచిన విధంగా సేవ హస్తాన్ని అందించానని తెలిపారు. ఈ కార్యక్రమం నాకు ఎంతో తృప్తి నిచ్చిందని, అవధులు లేని ఆనందం కలిగిందని హర్షం వ్యక్తం చేశారు. మండల తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి తనదైన శైలిలో విధులు నిర్వహిస్తూ మండల ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు అనేక రకాల సేవలు అందిస్తూ అందరి నోట శభాష్ అనిపించుకుంటున్నారు మండల తహసిల్దార్ సతీష్ కుమార్.

## అవాంచనీయ కార్యక్రమాలను అరికట్టడానికే

# 'ఆపరేషన్ చబుత్ర'

### - సర్కిల్ సీఐ శశిధర్ రెడ్డి

**మందమర్రి, మే 12, సూర్య మేజర్ న్యూస్.**

రాత్రి పూట వీధుల్లో సంచరించే జూలాయిలను అదుపులోకి తీసుకుని, వారు చేసే అవాంఛనీయ కార్యక్రమాలను అరికట్టడానికి ఆపరేషన్ చబుత్ర నిర్వహిస్తున్నామని పట్టణ సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు. రాత్రి పూట జరిగే నేరాలను





నియంత్రించేందుకు సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు సిబ్బందితో కలిసి శనివారం అర్ధరాత్రి పట్టణాన్ని అష్టదిగ్బంధనం చేశారు. రోడ్లపై అర్ధరాత్రి ఆవారాగా, అనుమానాస్పదంగా తిరుగుతున్న 30 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 18 బైకులు, 1 కారు, 5 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఇద్దరిపై డీడీ కేస్ లు నమోదు



చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అర్ధరాత్రి అరుగుల మీద బాతకానీలు కొడుతూ, రోడ్లమీద ఇష్టానుసారం బైకులపై తిరుగుతూ కాలనీ వాళ్లకు ఇబ్బందులకు గురిచేసిన జులాయిలను, మద్యం మత్తులో వాహనాలపై తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తు, గొడవలు సృష్టిస్తు, అనుమాన స్పదంగా రోడ్లపై తిరుగుతున్న వారిని ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. చబుత్ర నిరంతరం నిర్వహిస్తామని అయన స్పష్టం చేశారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలకు మైనర్లు, 30 సంవత్సరాల లోపు వారే అధికంగా ఉంటున్నారని, వీరికి కౌన్సిలింగ్ చేసి మార్పు తీసుకొచ్చినట్లైతే నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందనీ ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నేర రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి పట్టణవాసులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి, రామకృష్ణాపూర్, కాసిపేట ఎస్సైలు సర్కిల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాతృ దినోత్సవం

**నిర్మల్,మే 12,సూర్య మేజర్ న్యూస్**

సంగీత సాహిత్య సామాజిక సేవా సంస్థ కలం స్వర స్నేహం వ్యవస్థాపకులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య పిలుపు మేరకు నిర్మల్ జిల్లా కలం స్నేహం అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఆదివారం మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ముఖ్య అతిథిగా జాతీయ ఉపాధ్యక్షులు శ్రీమతి హరిరమణ, ప్రత్యేక అతిథి లాయర్ నివేదిత పాల్గొని మాతలను సదాగౌరవించుకోవడం వృద్ధాప్యంలో వారి ఆలనా పాలనా చూసుకోవడం అందరి బాధ్యత అని కని పెంచిన తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయకూడదని సందేశాన్ని అందించారు.ఈ సందర్భంగా హాజరైన పలువురు మాతలకు పాదపూజ చేసి,శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కలం స్నేహం



అధ్యక్షురాలు దేవి ప్రియ, కార్యదర్శులు నిర్వాహకులు కడారిదశరథ్, కొండూరు పోతన్న నాట్య చిన్నారులు ప్రణవశ్రీ సరక్షి నందిని కవులు కవయిత్రులు పోలీస్ భీమేశ్,వెంకటి,సుజాత,అనిలా కవితా రాణి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె జయప్రదం చేయాలని పోస్టర్ల ఆవిష్కరణ

**మామాడ, 12,సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి రాజన్న కోరారు. మామడ మండలం న్యూ సాంగ్వి బీడీ కంపెనీలో కరపత్రాలను ఆవిష్కరించారు. 11 ఏళ్ల బీజేపీ పాలనలో కార్మిక ప్రమాణాలు పడిపోయాయని ధరలు పెరిగిన కార్మికుల వేతనాలు పెంచకపోవడం శోచనీయమని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 20న చేపట్టే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.



## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్,మే12,సూర్య మేజర్ న్యూస్**



జిల్లాలో ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

### ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే గ్రామ రెవెన్యూ సదస్సుల లక్ష్యం

ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే గ్రామ రెవెన్యూ సదస్సుల లక్ష్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. కుంటాల మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి మండలంలోని అన్ని గ్రామాల్లో ఇప్పటికే నిర్వహించిన సదస్సులు నేటితో ముగిశాయని పేర్కొన్నారు. భూ సమస్యలపై ఇప్పటికీ దరఖాస్తులు చేయలేకపోయిన ప్రజలు మళ్ళీ నిర్వహించే గ్రామ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో బైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్ కమల్ సింగ్, ఇతర రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ రాయితీ గడువు పెంపు

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్,మే12,సూర్య మేజర్ న్యూస్ :**

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ రాయితీ గడువును ప్రభుత్వం మరోసారి పెంచినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సోమవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణలో 25 శాతం రాయితీ వెసులుబాటు గడువును ప్రభుత్వం ఈ నెల 31వ తేదీ వరకు పెంచినట్లు తెలిపారు. ఆమోదం పొందిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ దరఖాస్తులను క్రమబద్ధీకరించుకోవాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.